జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
ఖమ్మం
గురువారం | 16 | ఏప్రిల్ | 2026 ◆ పేజీలు : 5

## గ్రామీణ అభివృద్ధితో ప్రజల జీవన ప్రమాణాల పెంపు లక్ష్యం డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క

- కల్లూరులో రూ.10.50 కోట్లతో 50 పడకల కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ప్రారంభం
- కల్లూరు నారాయణపురంలో రూ.2.75 కోట్లతో 33/11 కేవీ విద్యుత్ ఉపకేంద్రానికి శంకుస్థాపన
- కల్లూరు మండలం నారాయణపురంలో



33/11 కేవీ సబ్ స్టేషన్ నిర్మాణ పనులకు శంకు స్థాపన చేసి, కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ను

ప్రారంభించిన డిప్యూటీ సీఎం, మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి

2 లో...



# విద్యుత్ మౌలిక వసతుల విస్తరణతో పేదల అభివృద్ధి...

## డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

- గ్రామీణ విద్యుత్ సరఫరా మెరుగుదలకు సబ్ స్టేషన్ కీలకం
- పెరుగుతున్న డిమాండ్ కు అనుగుణంగా అదనపు విద్యుత్ ఉపకేంద్రాల నిర్మాణం
- నిరుపేదలకు ప్రభుత్వ భూముల్లో ఇంటి పట్టాల పంపిణీకి హామీ
- మహిళల ఆర్థికాభివృద్ధికి వడ్డీ లేని రుణాలు, సంక్షేమ పథకాల అమలు

**సత్తుపల్లి, ఏప్రిల్15 (ప్రజా జ్యోతి):** విద్యుత్ మౌలిక వసతుల విస్తరణతో పేదల అభివృద్ధి సాధ్యం అవుతుందని డిప్యూటీ సి.ఎం. మల్లు భట్టి విక్రమార్క తెలిపారు.డిప్యూటీ సి.ఎం. మల్లు భట్టి విక్రమార్క బుధవారం రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖల మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి, ఎన్పిడిసియల్ సిఎండి వరుణ్ రెడ్డి, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, సత్తుపల్లి శాసన సభ్యురాలు మట్టా రాగమయి దయానంద్ లతో కలిసి సత్తుపల్లి మండలం రేజర్ల గ్రామంలో ఏర్పాటు చేయనున్న 33/11 కేవీ సబ్ స్టేషన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో డిప్యూటీ సి.ఎం. మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా మరింత మెరుగుపదేందుకు ఈ సబ్ స్టేషన్ ఉపయోగపడుతుందని తెలిపారు. రైతులకు

మిగతా 2 లో...

## రోడ్డు భద్రత సామాజిక బాధ్యతగా గుర్తించాలి

- అడిషనల్ డీజీ సంజయ్ కుమార్ జైన్



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** స్థానిక రోడ్డు భద్రత సామాజిక బాధ్యతగా గుర్తించాలని అడిషనల్ డీజీ సంజయ్ కుమార్ జైన్ అన్నారు.ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా రోడ్డు భద్రతపై విద్యార్థులకు అర్రైవ్ ఆలైవ్ అవగాహన కార్యక్రమం నగరంలోని ఎస్ ఆర్ జూనియర్ కాలేజ్ నిర్వహించారు. ఈ సందర్భంగా అడిషనల్ డీజీ మాట్లాడుతూ రోడ్డు భద్రత అనేది ప్రతి ఒక్కరి బాధ్యతని, ఇది ప్రమాదాలను నివారించి ప్రాణాలను కాపాడుతుందన్నారు. ద్విచక్ర వాహనాలపై హెల్మెట్,కార్లలో సీట్ బెల్ట్ ధరించడం,ట్రాఫిక్ సిగ్నల్స్ పాటించడం,మద్యం సేవించి డ్రైవింగ్ చేయకపోవడం, సెల్ ఫోన్ డ్రైవింగ్, అతివేగాన్ని నియంత్రించడం వంటి నిబంధనలు పాటించడం ద్వారా సురక్షిత ప్రయాణం సాధ్యమవుతుందన్నారు.యుద్ధాలలో, నేరాలల్లో మరణించే వారి కంటే రోడ్డు ప్రమాదాల్లోనే ఎక్కువ మంది చనిపోతున్నారనేది వాస్తవమని, ప్రతి సంవత్సరం సుమారు 1.8 లక్షల మంది ప్రాణాలు కోల్పోతుండగా, ప్రతి నిమిషానికి ఒక ప్రమాదం జరుగుతోందని, ప్రతి మూడు నిముషాలకు ఒకరు చనిపోతున్నారని పేర్కొన్నారు.మృతులలో అత్యధికులు 18–45 సంవత్సరాల మధ్య వయస్సు ఉన్న వారు ఎక్కువవున్నారని తెలిపారు. మితిమీరిన వేగం,నిర్లక్ష్యం, రోడ్డు భద్రతా నియమాలు పాటించకపోవడం

మిగతా 2 లో...

## అక్రమ ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు

- ◆ బోనకల్ ఎస్సై వదిలి వెంకన్న
- ◆ అక్రమ ఇసుక రవాణా చేస్తున్న వాహనంపై కేసు నమోదు చేసిన బోనకల్ పోలీసులు





**బోనకల్, ఏప్రిల్ 15 (ప్రజా జ్యోతి):** మండలంలో అక్రమంగా ఇసుక రవాణా జరుగుతుందని పోలీసుల విశ్వసనీయ సమాచారం మేరకు బుధవారం తనిఖీలు నిర్వహించారు. అనుమతులు

మిగతా 2 లో...

# కల్తీ ఫుడ్ పై కంట్రోల్ ఏది ?

5 లో..

- ఫాస్ట్ ఫుడ్ సెంటర్ లో నాణ్యతలేని ఆహార పదార్థాలు
- ప్రజల ఆరోగ్యాలతో చలగాటం
- నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్న ఫుడ్ సేఫ్టీ అధికారులు
- బోనకల్ మండల కేంద్రంలో ఇష్ట రాజ్యాంగ వ్యవహరిస్తున్న ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు
- అంతా కెమికల్ తోనే ఫాస్ట్ ఫుడ్ సెంటర్ల వ్యాపారం
- ఇకనైనా ఫుడ్ సేఫ్ అధికారులు స్పందిస్తారా లేదా చూడాలి.?





## రోడ్డు భద్రత సామాజిక బాధ్యతగా గుర్తించాలి



(మొదటి పేజీ తరువాయి...)

వల్ల ఈ మరణాలు సంభవిస్తున్నాయని అన్నారు.విదేశాల్లో కఠినమైన చట్టాలు, భారీ జరిమానాలు ఉండటంతో ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తారని, కానీ ఇండియాలోకి రాగానే అవే నిబంధనలను నిర్లక్ష్యం చేస్తారని, ఈ అలసత్వం వల్ల ఏటా భారీగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు.ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు రోడ్డు భద్రతా నియమాలు పాటించడం ద్వారా పిల్లలకు రోల్ మోడల్ (ఆదర్శం)గా నిలవాలని, ట్రాఫిక్ నిబంధనలు, హెల్మెట్,సీట్ బెల్ట్ ధరించడం వంటివి నిత్యజీవితంలో పాటిస్తూ,పిల్లలకు అవగాహన కల్పించాలన్నారు.ఉపాధ్యాయులు పాఠశాలలో, తల్లిదండ్రులు ఇంట్లో భద్రతా అలవాట్లను ప్రోత్సహించడం ద్వారా ప్రమాదాలను అరికట్టవచ్చని సూచించారు.అవగాహన కార్యక్రమంలో నేర్చుకున్న ప్రతి అంశాన్ని కుటుంబ సభ్యులకు, బంధువులకు అవగాహన కల్పించాలన్నారు.పోలీస్ కమిషనర్ సునీల్ దత్ మాట్లాడుతూ చిన్న నిర్లక్ష్యపు చర్యల వల్ల రోడ్డు ప్రమాదాలు జరిగి కుటుంబాలు రోడ్డున పడే పరిస్థితులు ఏర్పడుతున్నాయని అన్నారు. రోడ్డు ప్రమాదం వల్ల కుటుంబంలోని వ్యక్తిని కోల్పోవడం కుటుంబానికి తీరని లోటని, ఇది తీవ్రమైన దుఃఖం, మానసిక వేదన,నిత్యజీవితంలో పెను మార్పులను కలిగిస్తుందని, మానసిక ఒత్తిడి, ఆర్థిక కష్టాలు ఎదురవుతాయని గుర్తించాలన్నారు. బయటకు వెళ్లిన వ్యక్తులు క్షేమంగా ఇంటికి చేరుకోవడం కోసం హెల్మెట్, సిట్ బెల్ట్ ధరించడం, సెల్ ఫోన్ డ్రైవింగ్ చేయవద్దని కుటుంబ సభ్యులు చెప్పాలన్నారు. విద్యార్థులు రోడ్డు భద్రతా నిబంధనలు ఖచ్చితంగా పాటిస్తామని, హెల్మెట్, సీటు బెల్ట్ ధరిస్తామని, మద్యం తాగి వాహనం నడపమని ప్రతిజ్ఞ చేశారు.కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ లా &ఆర్డర్ ప్రసాద్ రావు, ఆర్టివో రాజశేఖర్, ఏసీపీలు రమణమూర్తి,మహేష్,శ్రీనివాసులు, సర్వర్,సిఐలు భానుప్రకాష్, కరుణాకర్,బాలకృష్ణ, మోహన్ బాబు,రాజిరెడ్డి,సత్యనారాయణ,అప్పలనాయుడు పాల్గొన్నారు.

## అక్రమ ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు

(మొదటి పేజీ తరువాయి...)

లేకుండా ఇసుకను రవాణా చేస్తున్న ఒక వాహనాన్ని చిరునోముల సమీపంలో ఆపి తనిఖీ చేయగా వాహనంలో ఇసుకను అక్రమంగా తరలిస్తున్నట్లు గుర్తించారు. పోలీసుల విచారణలో వాహన డ్రైవర్ ఖమ్మం రమణ గుట్టకు చెందిన యూసఫ్ పాషా అశోక్ లేలాండ్ వాహనంలో ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘిస్తూ అక్రమంగా ఇసుక తరలిస్తున్నట్లు బోనకల్ ఎస్సై పొదిలి వెంకన్న తెలిపారు. అట్టి ఇసుక తరలిస్తున్న వాహనాన్ని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. నిందితుడు పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. అక్రమంగా ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని, ఇలాంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలు చేస్తే చట్టపరమైన చర్యలు తప్పవని ప్రజలకు బోనకల్ ఎస్సై పొదిలి వెంకన్న హెచ్చరించారు.

## కలవకుంట్ల కవితను కలిసిన తెలంగాణ ఉద్యమకారణ సీనియర్ మహిళ నాయకురాలు పోతురాజు రమాదేవి



**ఖమ్మం ప్రతినిధి ప్రజాజ్యోతి** తెలంగాణ ఉద్యమకారిణి బి ఆర్ ఎస్ సీనియర్ మహిళా నాయకురాలు పోతురాజు రమాదేవి జాగృతి ఖమ్మం జిల్లా అధ్యక్షురాలు గట్టు కరుణ ఆధ్వర్యంలో చేరారు. బంజారాహిల్స్ కల్వకుంట్ల కవితక్క నివాసమైన జాగృతి ఆఫీస్ లో పలువురు మహిళలతో కలిసి చేరటం జరిగింది.ఈ కార్యక్రమంలో ఖమ్మం జాగృతి సభ్యులు గుంటి సుందర్, కిషన్ నాయక్, వనం నాగేందర్ ,రాజు నాయక్ , లక్ష్మి, వినోద పాల్గొన్నారు

# విద్యుత్ మౌళిక వసతుల విస్తరణతో పేదల అభివృద్ధి





(మొదటి పేజీ తరువాయి...)

గృహ వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ అందించేందుకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందన్నారు.ప్రజలకు నాణ్యమైన విద్యుత్తు అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, పెరుగుతున్న విద్యుత్ డిమాండ్ కు అనుగుణంగా ఎక్కడ కోతలు జరగకుండా అవసరమైన చోట అదనపు విద్యుత్ ఉపకేంద్రాలను నిర్మిస్తున్నామని తెలిపారు.నిరుపేదలకు ప్రభుత్వ స్థలాలలో ఇంటి పట్టాలు పంపిణీ చేయడం గత కాంగ్రెస్ హయాంలో అనేకసార్లు చేపట్టిందని గుర్తు చేశారు. గత ప్రభుత్వ పాలనలో ఈ ప్రక్రియ పూర్తిస్థాయిలో విస్మరించిందని, భవిష్యత్తులో రేజర్ల గ్రామంలో అర్హులైన నిరుపేదలకు తప్పనిసరిగా ఇంటి పట్టాలు అందిస్తామని డిప్యూటీ సీఎం పేర్కొన్నారు.నూతన రేషన్ కార్డుల జారీ, మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, మహిళలకు వడ్డీ లేని రుణాలు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ వంటి అనేక కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు. ప్రభుత్వానికి వచ్చే ప్రతి రూపాయి పేద ప్రజల కోసం ఖర్చు చేయడమే లక్ష్యంగా తమ ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు.మహిళలు డ్వాక్రా సంఘాలలో చేరి వడ్డీ లేని రుణాలు పొంది ఆర్థికంగా ఎదగాలని సూచించారు. గ్రామంలో అందుబాటులో ఉన్న ప్రభుత్వ భూమిలో సోలార్ విద్యుత్ ప్లాంట్ ఏర్పాటుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. గ్రామానికి అవసరమైన అన్ని అభివృద్ధి కార్యక్రమాలను ప్రభుత్వం తప్పనిసరిగా అమలు చేస్తుందని పేర్కొన్నారు.మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు అనుకూలంగా లేకపోయినా పేదల సంక్షేమం, అభివృద్ధిని తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యంగా తీసుకుంటోందన్నారు. అభివృద్ధి, సంక్షేమం జోడెద్దుల్లాగా ప్రభుత్వం ప్రజలకు అందిస్తోందని పేర్కొన్నారు.ఈ రోజే మూడు కొత్త ఆసుపత్రులను ప్రారంభించడంతో పాటు 4 కొత్త సబ్ స్టేషన్ లకు శంకుస్థాపనలు చేసినట్లు తెలిపారు. నిన్ననే సత్తుపల్లిలో యంగ్ ఇండియా స్కూల్ కు శంకుస్థాపన చేసినట్లు వెల్లడించారు.పేదల సంక్షేమం కోసం 200 యూనిట్ల ఉచిత విద్యుత్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, సన్న బియ్యం పంపిణీ, కొత్త రేషన్ కార్డుల జారీ, ఇందిరమ్మ ఇళ్ల వంటి అనేక కార్యక్రమా లను ప్రభుత్వం అమలు చేస్తున్నదని తెలిపారు.ధనికులు సమాజంలో ఎలా జీవిస్తారో అదే స్థాయిలో ప్రతి పేదవాడు ఆత్మగౌరవంతో జీవించేలా ప్రభుత్వం చర్యలు చేపడుతున్నదని పేర్కొన్నారు.రేజర్ల గ్రామంలోని ప్రభుత్వ భూమిలో లేఔట్ ఏర్పాటు చేసి అర్హులైన నిరుపేదలకు ఇంటి పట్టాలు పంపిణీ చేస్తామని, స్థానిక ఎమ్మెల్యే ప్రతిపాదన మేరకు ఈ ప్రక్రియను ముందుకు తీసుకెళ్తామని మంత్రి హామీ ఇచ్చారు.సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ మాట్లాడుతూ ఈ రోజు డిప్యూటీ సీఎం, మంత్రి పొంగులేటి కలిసి అనేక అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించినందుకు వారికి కృతజ్ఞతలు తెలిపారు. త్వరలోనే మరో విడత ఇందిరమ్మ ఇళ్ల జాబితా విడుదల అవుతుందని పేర్కొన్నారు. సుమారు 400 మందికి గృహ స్థలాలను కేటాయించేందుకు చర్యలు చేపట్టామని తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర రావు, హస్తకళల సంస్థ చైర్మన్ నాయుడు సత్యనారాయణ, కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, ఎస్ఈ ఎన్పిడిసిఎల్ శ్రీనివాస చారి, తహసీల్దార్, ఎంపీడీఓ, సంబంధిత అధికారులు, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, మున్సిపల్ చైర్ పర్సన్ రెహానా కమల్, వైస్ చైర్ పర్సన్ బొంతు సుమలత, గొర్ల మారి రామ్మోహన్ రెడ్డి, సుబ్బారెడ్డి, ప్రజా ప్రతినిధులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# గ్రామీణ అభివృద్ధితో ప్రజల జీవన ప్రమాణాల పెంపు లక్ష్యం డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క

- **కల్లూరులో రూ.10.50 కోట్లతో 50 పడకల కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ప్రారంభం**
- **కల్లూరు నారాయణపురంలో రూ.2.75 కోట్లతో 33/11 కేవీ విద్యుత్ ఉపకేంద్రానికి శంకుస్థాపన**
- **కల్లూరు మండలం నారాయణపురంలో 33/11 కేవీ సబ్ స్టేషన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసి, కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ను ప్రారంభించిన డిప్యూటీ సీఎం, మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి**





**కల్లూరు, ఏప్రిల్ 15 ప్రజా జ్యోతి:** గ్రామీణ ప్రాంతాల అభివృద్ధితో ప్రజల జీవన ప్రమాణాల పెంపు లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క బుధవారం రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి, ఎన్.పి.డి.సి.ఎల్ సీఎండి వరుణ్ రెడ్డి, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, సిపి సునీల్ దత్, సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ లతో కలిసి సత్తుపల్లి నియోజకవర్గం కల్లూరు మండలంలో పర్యటించారు. ముందుగా కల్లూరు మండలంలో నారాయణపురం గ్రామంలో 2 కోట్ల 75 లక్షల రూపాయల అంచనా వ్యయంతో నిర్మించనున్న 33/11 కేవీ విద్యుత్ ఉపకేంద్రం నిర్మాణ పనులకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డితో కలిసి శంకుస్థాపన చేసి, 10 కోట్ల 50 లక్షల వ్యయంతో నిర్మించిన వైద్య విధాన పరిషత్ కు చెందిన 50 పడకల కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల సమగ్ర అభివృద్ధికి కట్టుబడి ఉందని తెలిపారు. ప్రతి గ్రామానికి నాణ్యమైన విద్యుత్, వైద్య సేవలు, మౌళిక సదుపాయాలు అందించడమే లక్ష్యమని అన్నారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేస్తున్నామని చెప్పారు. కల్లూరు కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ద్వారా కల్లూరు, తల్లాడ, పెనుబల్లి మండలాల పరిసర పలు గ్రామాలకు చెందిన ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుతాయని రాష్ట్రంలోని ప్రతి వ్యక్తికి వైద్య సేవలను అందుబాటులోకి తీసుకువచ్చే లక్ష్యంతోనే ప్రజా ప్రభుత్వం చిత్తశుద్ధితో ముందుకు వెళుతున్నదని తెలిపారు. 33/11 కేవి విద్యుత్ ఉపకేంద్రం ద్వారా పరిసర గ్రామాలకు నిరంతర విద్యుత్ సరఫరా మెరుగుపడుతుందని తెలిపారు. గ్రామీణ ప్రజలకు సమీపంలోనే మెరుగైన వైద్య సేవలు అందించడంలో ఈ ఆసుపత్రి కీలకంగా నిలుస్తుందని పేర్కొన్నారు. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం కట్టుబడి ఉందని, విద్యుత్, ఆరోగ్య రంగాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర రావు, హస్తకళల సంస్థ చైర్మన్ నాయుడు సత్యనారాయణ, కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, విద్యుత్ శాఖ ఎస్ఇ శ్రీనివాసాచారి, డిసిహెచ్ఎస్ డా. రాజశేఖర్, వైద్యాధికారులు, విద్యుత్ శాఖ, సంబంధిత శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# వరి,మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను పెంచాలి

- రైతు సంఘం రాష్ట్ర నాయకులు బండి రమేష్




**ఖమ్మం రూరల్ ప్రజా జ్యోతి :** వరి,మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ప్రభుత్వం వెంటనే పెంచాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర నాయకులు బండి రమేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలంలోని వరంగల్ క్రాస్ రోడ్ వద్ద గల తమ్మినేని సుబ్బయ్య భవనంలో తెలంగాణ రైతు సంఘం పాలేరు డివిజన్ అధ్యక్షులు బిక్కసాని గంగాధర్ అధ్యక్షతన రైతు సంఘం పాలేరు డివిజన్ కమిటీ సమావేశం బుధవారం నిర్వహించారు.ఈ సమావేశంలో బండి రమేష్ మాట్లాడుతూ...వరి,మొక్కజొన్న పంట కొనుగోలు కేంద్రాలను పెంచి పండించిన ప్రతి గింజను ప్రభుత్వమే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు.వరికి బోనస్ డబ్బులు వెంటనే చెల్లించాలన్నారు. మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను తక్షణమే పెంచి ప్రభుత్వం కొనుగోలు చేసే 26 క్వి0టాలను రద్దు చేసి,రైతు పండించిన ప్రతి గింజను కొనుగోలు చేయాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న రైతు వ్యతిరేక విధానాలను వివరించారు. నల్ల చట్టాలను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఢిల్లీ సరిహద్దుల్లో 700 మంది రైతులు చనిపోతే మోడీకి కనికరం లేకపోవడం సిగ్గుచేటు అన్నారు.రైతు భరోసా, రెండు లక్షల రుణమాఫీ వెంటనే పూర్తిస్థాయిలో అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సంఘం డివిజన్ కార్యదర్శి గుడవర్తి నాగేశ్వరావు మాట్లాడుతూ...రైతులను ఇబ్బంది పెట్టడమే కాంగ్రెస్ లక్ష్యమా అని ప్రశ్నించారు.రైతు ప్రభుత్వం, ప్రజా ప్రభుత్వం అని చెప్పుకునే కాంగ్రెస్ అధికారం చేపట్టిన రెండున్నర ఏళ్ళల్లో రైతులను తీవ్ర ఇబ్బందులకు గురిచేసిందన్నారు.ఈ సమావేశంలో సీఐటీయూ డివిజన్ నాయకులు షేక్ బషీరుద్దీన్,రైతు సంఘం డివిజన్ నాయకులు మల్లెల సన్మతి రావు,రచ్చ నరసింహారావు,తోట పెద్ద వెంకటరెడ్డి, ప్రతాపనేని వెంకటేశ్వర్లు,ఉరడీ సుదర్శన్ రెడ్డి,తుళ్లూరు నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ సీనియర్ నేత మహమ్మద్ జావిద్ మృతి

- కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ దిగ్భ్రాంతి
- కాంగ్రెస్ పార్టీకి జావిద్ అందించిన సేవలు మరువలేనివి
- జావిద్ కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుంది



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** కాంగ్రెస్ సీనియర్ నేత, ఖమ్మం కార్పొరేషన్ పార్టీ మాజీ అధ్యక్షుడు మహమ్మద్ జావిద్ రోడ్డు ప్రమాదంలో మృతి పట్ల జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. గత పది సంవత్సరాలపాటు పార్టీ కష్టకాలంలో ముందుండి జావిద్ సేవలు అందించారని గుర్తు చేశారు. ఖమ్మం నగర కార్పొరేషన్ మాజీ అధ్యక్షునిగా, ప్రస్తుతం పిసిసి కార్యవర్గ సభ్యునిగా, రాజీవ్ గాంధీ పంచాయతీ అభియాన్ కమిటీలో కీలక నేతగా, సేవాదళ్ రాష్ట్ర నాయకునిగా సుదీర్ఘకాలం పార్టీకి ఆయన అందించిన సేవలు మరువలేనివి అన్నారు. మహమ్మద్ జావిద్ కుటుంబానికి జిల్లా కాంగ్రెస్ పార్టీ అండగా నిలుస్తుందని తెలిపారు. జావిద్ కుటుంబానికి ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ తన తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేశారు. జావిద్ ఆత్మకు శాంతి కలగాలని ఆయన ప్రార్థించారు.

## గర్భిణీలు బాలింతలు చిన్నారులు అంగన్వాడి సేవలు వినియోగించుకోండి

- వరంగల్ ఆర్జేడి ఝాన్సీ లక్ష్మీబాయి.



**కల్లూరు, ఏప్రిల్ 15 : ప్రజా జ్యోతి** గర్భిణీలు, బాలింతలు, చిన్నారులు అంగన్వాడీ కేంద్రాలలో అందించే సేవలు వినియోగించుకోవాలని వరంగల్ ఆర్జెడి ఝాన్సీ లక్ష్మీబాయి అన్నారు. కల్లూరు ప్రాజెక్ట్ పరిధిలోని చంద్రుపట్ల 5 అంగన్వాడీ కేంద్రంలో సూపర్వైజర్ జొన్నలగడ్డ సుజాత ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పోషణ పక్వాడ్ కార్యక్రమంలో ఆర్జెడి ఝాన్సీ లక్ష్మీబాయి మాట్లాడుతూ మారుతున్న కాలానికి అనుగుణంగా అంగన్వాడీ వ్యవస్థను ఆధునిక టెక్నాలజీకి అనుగుణంగా రూపొందించామన్నారు. గర్భిణీలు బాలింతలకు పోషకాహారం అందిస్తూ ఆరోగ్యశాఖ సహకారముతో వ్యాధి నిరోధక టీకాలు, తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషక విలువలు కలిగిన ఆహారం తయారు చేసుకునే విధానం, రక్తహీనత సమస్యలు రాకుండా, సుఖ ప్రసవం అవ్వడానికి తీసుకోవలసిన జాగ్రత్తలు, అంగన్వాడి కేంద్రాల ద్వారా టీచర్లు సేవలు అందిస్తున్నారని ప్రశంసించారు. మహిళలు, శిశువుల సంక్షేమమే లక్ష్యంగా ఐసిడిఎస్ పనిచేస్తుందని అన్నారు. అధునాతన పద్ధతిలో చిన్నారులకు ఆటపాటలతో విద్య బోధన నిర్వహిస్తున్నామని అన్నారు. రెండు సంవత్సరంలో పూర్తయిన పిల్లలందరినీ అంగన్వాడీ కేంద్రాలకు పంపించాలని సూచించారు. అంగన్వాడి కేంద్రాల్లో టీచర్లు పిల్లల ఎదుగుదల, మానసిక వికాసము , అభివృద్ధి , తదితర అంశాలను పరిశీలించి తల్లిదండ్రులకు ప్రగతి నివేదికను అందిస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ పద్మ, ఆయా తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ అభయ ఆంజనేయ స్వామి ఆలయానికి వితరణ చేసిన గాంధీపురం వాసులు

**కారేపల్లి, ఏప్రిల్ 15, ప్రజాజ్యోతి:** సింగరేణి మండల పరిధిలోని సీతారాంపురం పంచాయితీ అనంతరం తండా గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్నా శ్రీ అభయ ఆంజనేయ స్వామి వారి ఆలయానికి గాంధీపురం గ్రామానికి చెందిన కాపా చంద్రం దంపతులు, సింగు వెంకటేశ్వర్లు – సరళ దేవి దంపతులు బుధవారం ఆలయ నిర్మాణ పనుల నిమిత్తం చెరో పది వేలు చొప్పున 20వేల రూపాయలు ఆలయ కమిటీ వారికి వితరణ చేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ వారు దాతలను అభినందించారు.



## ఎమ్మెల్యే కి అభినందనలు తెలిపిన గేటు కారేపల్లి పాలకమండలి, గ్రామ ప్రజలు



**కారేపల్లి ఏప్రిల్ 15, ప్రజాజ్యోతి:** సింగరేణి మండల పరిధిలోని గేటు కారేపల్లి గ్రామపంచాయతీకి హైమాక్స్ లైటు మంజూరైనాది, బుధవారం ఆలైటు నిర్మాణం కొరకు పనులు ప్రారంభించారు. ఈ పనుల ప్రారంభంలో గ్రామపంచాయతీ కార్యదర్శి కే. అనూష, సర్పంచ్ పూ సం ఎల్లయ్య,ఉప సర్పంచ్ కందుల సామేలు, వార్డు మెంబర్ మొడు శ్రీనివాసరావు, గ్రామస్తులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ అభివృద్ధిలో భాగంగా గ్రామ ప్రజలు, పాదాచారులు రాత్రి వేళలో ఎలాంటి ఇబ్బంది పడవద్దు అనే ఉద్దేశంతో ఎమ్మెల్యే మా గ్రామానికి వెలుతురు నిమిత్తం ఐమాక్స్ లైటు మంజూరు చేసినారు. అందుకు ఆయనకు ప్రత్యేక ధన్యవాదాలు, అభినందనలు తెలిపారు.

## పంచాయతీ అభివృద్దే ప్రధాన లక్ష్యం

- గాదెపాడు సర్పంచ్ భూక్యా రంజిత్ కుమార్.



**కారేపల్లి, ఏప్రిల్ 15, ప్రజా జ్యోతి :** గ్రామ పంచాయతీ అభివృద్దే నా ప్రధాన లక్ష్యమని గాదెపాడు సర్పంచ్, సింగరేణి మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు భూక్యా రంజిత్ కుమార్ అన్నారు.సింగరేణి మండలం గాదెపాడులో నూతనంగా నిర్మించిన సైడ్ కాలువలను బుధవారం పంచాయతీరాజ్ ఏఈ ఎం. రాజశేఖర్ పరిశీలించి, సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ తాను సర్పంచ్ గా పదవి ప్రమాణ స్వీకారం చేసిన నాటి నుండి ఇప్పటివరకు వైరా ఎమ్మెల్యే మాళోత్ రాందాస్ నాయక్ సహకారంతో గ్రామపంచాయతీలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను చేశానన్నారు. వర్షాకాలం నీరు ఇళ్ల ముందు, రోడ్లమీద నిలవకుండా వెళ్లేందుకు సైడ్ కాలువలు నిర్మించానన్నారు. అదేవిధంగా గ్రామంలో మంచినీటి సమస్య లేకుండా ముందస్తు చర్యలు చేపట్టి, నీటి కొరత లేకుండా చేశానన్నారు. గ్రామంలో, గ్రామం వెలుపల, చెరువు కట్టలపై రోడ్లకు ఇరువైపులా ముళ్ళ కంపలు, ముళ్ళపొదలు లేకుండా జెసిబి, డోజర్ల సహాయంతో శుభ్రం చేశానన్నారు. అంతేకాకుండా వేసవిలో తగు జాగ్రత్తలు పాటించాలని గ్రామపంచాయతీ ప్రజలకు అవగాహన కల్పించామన్నారు. తాను ముందు ముందు చేయబోయే గ్రామాభివృద్ధికి ప్రజలు సహకరించాలని సర్పంచ్ రంజిత్ కుమార్ కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు యడ్లపల్లి రాము తదితరులు పాల్గొన్నారు.

## విలువలతో కూడిన విద్యను అందించిన గొప్ప గురువు హెచ్ ఎల్ నరసింహారావు

- సంస్మరణ సభలో పలువురు వక్తలు




**ఎర్రుపాలెం ప్రజా జ్యోతి** మీనవోలు గ్రామ వాస్తవ్యులు విశ్రాంత లెక్చరర్ హెచ్ ఎల్ నరసింహారావు సంస్మరణ సభ మీనవోలులో ని నాలెడ్జ్ సెంటర్లో బుధవారం నిర్వహించారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న పలువురు వక్తలు హెచ్ ఎల్ నరసింహారావు విద్యారంగానికి చేసిన కృషిని కొనియాడారు. ఆదర్శవంతమైన ఉపాధ్యాయుడిగా విలువలతో కూడిన జీవన విధానాన్ని అనుసరించి ఎంతో క్రమశిక్షణతో విద్యార్థులను తీర్చిదిద్ది సమాజానికి ఉత్తమ పౌరులను అందించిన ఘనత హెచ్ ఎల్ నరసింహారావుకే దక్కుతుంది అని పలువురు వక్తలు అభిప్రాయపడ్డారు.హెచ్ ఎల్ శిష్యులు కుటుంబ సభ్యులు ఆత్మీయ అభిమానులు ఏర్పాటు చేసిన ఈ సంస్మరణ సభలో ముఖ్య అతిథులుగా రిటైర్డ్ ప్రిన్సిపాల్ మరియు మాజీ ఇంటర్మీడియట్ బోర్డ్ జాయింట్ సెక్రటరీ కర్నాటి రామ్మోహన్ రావు పుతుంబాక కృష్ణప్రసాద్ సుశీల విద్యాసంస్థల అధినేత కరివేద వెంకటేశ్వరరావు రిటైర్డ్ ఉపాధ్యాయులు పారుపల్లి వెంకటేశ్వరరావు ఎరుపాలెం మండల విద్యాశాఖ అధికారి ఐ మురళీమోహన్ రావు, ఖమ్మం జిల్లా పంచాయతీరాజ్ యస్ ఇ వెంకటరెడ్డి మడుపల్లి ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు టి నరసింహారావు బూసా కోటేశ్వరావు, విశ్రాంత జిల్లా అగ్నిమాపక కేంద్ర నిర్వహణలో రాష్ట్రపతి అవార్డు గ్రహీత వై.వెంకటేశ్వరావు మీనవోలు గ్రామ సర్పంచి కె. కన్నమ్మ ఉప సర్పంచ్ కె సందీప్ రెడ్డి రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు కుడుముల రామిరెడ్డి సిహెచ్ మందయ్య , మాధవరపు నాగేశ్వర రావు,సగ్గుర్తి ఫిలిప్, ప్రొఫెసర్ ఎన్ .వెంకటేశ్వర్లు. పి వెంకటరామిరెడ్డి శ్రీ భాస్కర స్కూల్ యాజమాన్యం బి సూర్యనారాయణ బి వెంకటేశ్వరరావు హెచ్ ఎల్ నరసింహారావు కుమారులు జాతీయ భూభౌతిక పరిశోధన సంస్థ విశ్రాంత డైరెక్టర్ హరి రాంబాబు రిటైర్డ్ ఉపాధ్యాయులు మరియు కవి, నంది అవార్డు గ్రహీత హెచ్ వి ఎల్ ప్రసాద్ బాబు మూడో కుమారుడైన జాతీయ భూ భౌతిక పరిశోధన సంస్థ సీనియర్ సైంటిస్ట్ హెచ్ వి ఎస్ సత్యనారాయణ మరియు గ్రామ పెద్దలు హెచ్ ఎల్ నరసింహారావు ఆత్మీయ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## పిల్లలు బాలింతలు తల్లులు చిరుధా న్యాలు స్వీకరించాలి

- సూపర్వైజర్ మాలతి, గీతాబాయి.



**కారేపల్లి, ఏప్రిల్ 15, ప్రజా జ్యోతి:** సింగరేణి మండలం పరిధిలోని, సూర్య తండ రావోజి తండా, సీతారాంపురం గ్రామపంచాయతీలలో పోషణా పఖ్వాడ కార్యక్రమం సూపర్వైజర్లు మాలతి, గీతాబాయిల ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పిల్లల యొక్క మైలురాళ్ల గురించిచిరుధాన్యాలలో ఉన్న ప్రోటీన్ విటమిన్స్ మినరల్స్ పోషకాల గురించి తెలియపరచారు. తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషక విలువలు ఉండే ఆహార పదార్థాలు ఎలా తయారు చేసుకోవాలి,ప్రతి ఒక్క గర్భని, బాలింత అంగన్వాడి సెంటర్ లోనే భోజనం చేయాలని టి హెచ్ ఆర్ ఇచ్చే పిల్లలు బాలామృతం అందరూ కూడా పిల్లలకు పెట్టాలని, వాటిలో ఉన్న పోషక విలువలు గురించి తెలియపరచడం జరిగింది.అంగన్వాడీ కేంద్రంలో ఇస్తున్న పోషకాహారాలని తీసుకొని పిల్లలకి పెట్టవలసిందిగా కోరనైంది గ్రామంలో అందుబాటులో ఉన్న చిరుధాన్యాలు ఆకుకూరలు తినటం వల్ల మంచి ఆరోగ్యంగా ఉంటారని చెప్పడం జరిగింది మేడం 3–6 సంవత్సరాల పిల్లలని తప్పనిసరిగా అంగన్వాడి కేంద్రానికి పంపించాలని అంగన్వాడి కేంద్రంలో పిల్లలకి ఆటపాటల తో విద్య నేర్పిస్తారు అని తెలిపారు.వెల్ బేబీ షో నిర్వహించి ఆరోగ్యంగా వయసుకు తగ్గ ఎత్తు బరువు ఉన్న పిల్లలకు బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ లు బి. బాలు, భానోత్ రాందాస్, మూడు కిషోర్, పంచాయతీ కార్యదర్శులు,అంగన్వాడి టీచర్లు, ఆశా కార్యకర్తలు, బాలింతలు, గర్భిణీలు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో సీనియర్ కాంగ్రెస్ నాయకుడు మహమ్మద్ జావిద్ మృతి

- తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి బచ్చల కూరి నాగరాజు



**నెలకొండపల్లి, ఏప్రిల్ 15 ప్రజా జ్యోతి :** ఖమ్మం నగర కాంగ్రెస్ కమిటీ మాజీ అధ్యక్షులు,పీసీసీ సభ్యులు మహమ్మద్ జావిద్ ఆకాల మరణం పట్ల ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి బచ్చలకూరి నాగరాజు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ..కాంగ్రెస్ పార్టీ నాయకుడిని మాత్రమే కాదు.నాకు ఎంతో ఆత్మీయుడిని కోల్పోయాను. కాంగ్రెస్ పార్ టీకి,వ్యక్తిగతంగా నాకు కూడా ఈ మరణం తీరని విషాదాన్ని మిగిల్చింది" అని ఆవేదన వ్యక్తం చేశారు.కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని బచ్చలకూరి నాగరాజు ఆకాంక్షించారు.

## కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శిగా సిరాజుద్దీన్



**కల్లూరు, ఏప్రిల్ 15: ప్రజా జ్యోతి** ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కార్యవర్గంలో కల్లూరు పట్టణానికి చెందిన షేక్. సిరాజుద్దీన్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమితులయ్యారు. ఈ మేరకు టిపీసిసీ రాష్ట్ర అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాల మేరకు డిసీ సీ జిల్లా అధ్యక్షులు నూతి సత్యనారాయణ నియామక పత్రం అందజేశారు. సిరాజుద్దీన్ మాట్లాడుతూ నాపైన మ్మకం ఉంచి జిల్లా బాధ్యతలు అప్పగించినందుకు పార్టీ బలోపేతం కోసం కృషి చేస్తానన్నారు. డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఎమ్మెల్యే మట్టా రాగమయి లకు కృతజ్ఞతలు తెలిపారు.

# జావేద్ మృతి పట్ల టిడబ్ల్యూజేఎఫ్ హెచ్ 2843 తీవ్ర విచారం

- స్నేహశీలి, ఆత్మీయ నేస్తం జావేద్ అకాల మరణం విషాదకరం
- టిడబ్ల్యూజేఎఫ్ హెచ్ 2843 జిల్లా నాయకులు, ప్రెస్ క్లబ్ కమిటీ



**ఖమ్మం ప్రతినిధి ప్రజాజ్యోతి** బుధవారం సీనియర్ కాంగ్రెస్ నాయకులు, ఖమ్మం సిటీ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు మహమ్మద్ జావిద్ రోడ్డు ప్రమాదంలో మరణించడంతో టిడబ్ల్యూజేఎఫ్ హెచ్ 2843 యూనియన్ నాయకులు అండ్ ప్రెస్ క్లబ్ కమిటీ తీవ్ర విచారం వ్యక్తం చేశారు.జావేద్ స్నేహశీలి అని, ఆత్మీయ నేస్తమని,అందరితో సోదరుభావంతో, కుటుంబంలో ఒక వ్యక్తిగా ఉండేవాడని,అన్నా అని అడిగిన వెంటనే అక్కున చేర్చుకునే ఆప్తమిత్రుడుగా ఉండే జావీదు మరణం పట్ల టిడబ్ల్యూజేఎఫ్ హెచ్ 2843 యూనియన్ నాయకులు, ప్రెస్ క్లబ్ కమిటీ జావిద్ మరణం తీవ్రంగా కలచి వేసిందని ఆవేదన వ్యక్తం చేశా రు.మంచి రాజకీయ భవిష్యత్తు కలిగిన నాయకుడు రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం బాధాకరం అన్నారు.జావేద్ మృతి పట్ల తీవ్ర విచారం వ్యక్తం చేస్తూ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం, సానుభూతి తెలిపారు.

## పాము కాటుకు మహిళ మృతి



**బోనకల్, ఏప్రిల్ 15 (ప్రజా జ్యోతి ):** పాముకాటుకు మహిళ మృతి చెందిన సంఘటన పెద్ద బీరువెల్లి గ్రామంలో బుధవారం చోటు చేసుకుంది.స్థానికులు ,కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం... పెద్దబీరవల్లి గ్రామానికి చెందిన పంది వీర లక్ష్మి (40) భర్త నరసింహారావు బుధవారం ఉదయం తమ వ్యవసాయ పొలంలో మొక్కజొన్న కంకులు విరుస్తుండగా పాము కాటుకు గురైంది. తీవ్ర స్థితిలో ఉన్న ఆమెను చికిత్స నిమిత్తం ఖమ్మం ఖమ్మం ప్రభుత్వ ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో పరిస్థితి విషమించి మృతి చెందినట్లు తెలిపారు. ఈ ఘటనపై ధరకాస్తు అందగా బోనకల్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ప్రజా సమస్యలకు తక్షణమే పరిష్కార మార్గం

- మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని సుజాతరామనాధం





**మధిర ప్రజా జ్యోతి ప్రజా** సమస్యలు తక్షణ పరిష్కారమే లక్ష్యంగా మధిర మున్సిపాలిటీ నూతన పాలకవర్గం పనిచేస్తుందని మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని సుజాత రామనాధం స్పష్టం చేశారు.మధిర ట్యాంక్ బండపై పేరుకుపోయిన, పారిశుధ్యం,రోడ్డు మరమ్మతులు,విద్యుత్ దీపాల సమస్యల పట్ల దృష్టి సారించిన చైర్మన్ సుజాత రామనాధం ఆ వార్డు కౌన్సిలర్ రేవతితో కలిసి బుధవారం పనులు ప్రారంభించారు.ఈ మేరకు కార్మికులు ట్యాంకు బండపై దీపాలు,పగిలిపోయిన రోడ్డు మరమ్మతులను పూర్తి చేసి కంపచెట్లను తొలగించారు.ఈ సందర్భంగా చైర్మన్ సుజాత మాట్లాడుతూ,మధిర ట్యాంక్ బండకు వచ్చే ప్రజలకు మంచి వాతావరణం,ఆరోగ్యకరమైన జీవనశైలిని అందించడానికి పచ్చదనం పెంపు వంటి కార్యక్రమాలు త్వరలో చేపడతామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది,పారిశుధ్య కార్మికులు,ఎలక్ట్రిషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నవశకం ఆధ్వర్యంలో నాగపావనీకి సన్మానం



**ఎర్రుపాలెం ప్రజా జ్యోతి** ఈనాడు రిపోర్టర్ రామకృష్ణ కుమార్తె నాగపావనీ ఇటీవల విడుదలైన ఇంటర్మీడియట్ ఫలితాలలో మొదటి స్టేట్ ర్యాంకు సాధించిన, నాగపావనీ నీ బుధవారం నవ శకం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎర్రుపాలెం గ్రామ సర్పంచ్ నంద్రు అశ్విని నాగ పావనికి స్వీట్ తినిపించి శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో నవ శకం ఫౌండర్ మేక ల రమేష్, నవసకం ఎర్రుపాలెం మండలం అధ్యక్షులు మారబత్తుల మోహన్ రావు, ఎమ్మెస్ ఎఫ్ రాష్ట్ర నాయకులు సగ్గుర్తి శ్యాంబాబు నవ శకం కార్యదర్శి దేవరకొండ సుధాకర్ ,మరియు నవ శకం ఉపాధ్యక్షులు మోహన్, ఎర్రుపాలెం గ్రామ ఉపసర్పంచ్, షాబాషా, చప్పిడి వెంకటేశ్వరరావు దేవరకొండ ఏడుకొండలు, గోపాలరావు, బాలరాజు తరులు పాల్గొన్నారు.

## ఆదరణ సేవా ఫౌండేషన్ లో అనాధలకు అన్నదానం





**మధిర ప్రజా జ్యోతి** ఆదరణ సేవా ఫౌండేషన్ నందు బుధవారం నాడు అమరా జ నార్దన రావు తిధి సందర్భంగా వారి కుమారుడు అమరా శ్యాము వారి ఆధ్వర్యంలో ఆదరణ సేవా ఫౌండేషన్ లో ఉంటున్న అ నాధలకు అన్నదానం మరియు పురుషుల కు టీ షర్టులు అందజేశారు. ఈ కార్యక్రమంలో వాణి ట్రేడర్స్ అధినేత నాళ్ళ శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ కూ డా ఏదో ఒక సందర్భంగా ఇటువంటి అనాధలకు అన్నదానాలు మరియు బట్ట ల రూపంలో మరియు ఆర్థికంగా అందజేస్తే ఇటువంటి అనాధాశ్రమం నడిపే వారికి ఎంతో కొంత సహాయం చేసిన వారు అవుతామని అలాగే ప్రతి ఒక్కరూ కూడా ఏదో ఒక పబ్బానికి సేవ చేస్తూ ఉండాలని కోరారు.ఈ కార్యక్రమంలో నాళ్ళ జీవన కృష్ణ, మధిర ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షుడు నాళ్ళ శ్రీనివాసరావు, మధిర ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు జీవీ , సెక్రటరీ అరుణ్, కోశాధికారి కాకరపర్తి శ్రీనివాసరావు, ఉప కోశాధికారి ఎడవల్లి శ్రీధర్, ప్రచార కార్యదర్శి అర్జున్, సహాయ కార్యదర్శి మహంకాళి శ్రీనివాసరావు, వాసు, పసుపులేటి శ్రీనివాసరావు ,ఆదరణ సేవా ఫౌండేషన్ అధ్యక్షురాలు నిస్సి హరిని తదితరులు పాల్గొన్నారు.

# కల్తీ ఫుడ్ పై కంట్రోల్ ఏది ?

- ఫాస్ట్ ఫుడ్ సెంటర్ లో నాణ్యతలేని ఆహార పదార్థాలు
- ప్రజల ఆరోగ్యాలతో చలగాటం
- నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్న ఫుడ్ సేఫ్టీ అధికారులు
- బోనకల్ మండల కేంద్రంలో ఇష్ట రాజ్యాంగ వ్యవహరిస్తున్న ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు
- అంతా కెమికల్ తోనే ఫాస్ట్ ఫుడ్ సెంటర్ల వ్యాపారం
- ఇకనైనా ఫుడ్ సేఫ్ అధికారులు స్పందిస్తారా లేదా చూడాలి.?





**బోనకల్, ఏప్రిల్ 15 (ప్రజా జ్యోతి):** మండల కేంద్రంలో ఉన్న ఫాస్ట్ ఫుడ్ సెంటర్ పై అధికారుల పర్యవేక్షణ కరువైందని పలువురు ఆరోపిస్తున్నారు. కల్తీ ఫుడ్ పై కంట్రోల్ ఏది.? అని అంటున్నారు మండల ప్రజలు. పలురకాల మాంసాహార ఐటమ్స్ తో ఆహార ప్రియులను నట్టేట ముంచుతున్నారు. ఫాస్ట్ ఫుడ్ సెంటర్ లో ఇష్టానుసారంగా నాణ్యత లేని ఆహార పదార్థాలను అధిక ధరలకు విక్రయిస్తూ ప్రజారోగ్యానికి తూట్లు పొడుస్తున్నారు. మిగిలిన ఆహారాన్ని నిల్వ ఉంచి విక్రయిస్తుంటే ప్రజారోగ్యంపై ప్రభావం చూపుతోందని పలువురు మండిపడుతున్నారు.

### ఆహార విక్రయాలకు అనుమతి లేవి ?

ప్రస్తుతం మార్కెట్లో ఆహార పదార్థాల బిజినెస్ ఊపందుకుంటుంది. ఇదే అదునుగా భావిస్తున్న కొందరు ఫాస్ట్ ఫుడ్ సెంటర్ల యజమానులు ఫాస్ట్ ఫుడ్ సెంటర్లలో కల్తీ నూనె, కల్తీ ఆహారాన్ని విక్రయస్తూ ప్రజా ఆరోగ్యాన్ని దెబ్బతీస్తున్నారు. ఆహార పదార్థాలు విక్రయించే ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు ఆహార భద్రత అధికారుల నుంచి పలు అనుమతులు పొందాలి. అయితే ఈ అనుమతులకు విరుద్ధంగా కొందరు ఇష్టారాజ్యంగా ఆహార పదార్థాల విక్రయ కేంద్రాలను ఏర్పాటు చేసుకొని సంపాదనే ధ్యేయంగా నాణ్యత లేని పదార్థాలు విక్రయిస్తూ ప్రజారోగ్యాన్ని పక్కనపెట్టి సొమ్ము చేసుకుంటున్నారు. ఇంత జరుగుతున్నా ఈ ఫాస్ట్ ఫడ్ సెంటర్ల పై ఫుడ్ సేఫ్టీ అధికారులు చర్యలు తీసుకోకపోవడంపై పలు అనుమానాలు వెలువెత్తున్నాయి.

### ఆహార విక్రయ కేంద్రాలకు నిబంధనలు ఇవే...

ఆహార పదార్థాలు విక్రయించే రెస్టారెంట్ లకు, భోజన హోటళ్ లకు, ఫాస్ట్ ఫుడ్ సెంటర్ లకు, దాబాలకు, కర్రీ పాయింట్ లకు రిజిస్ట్రేషన్ తో పాటు, ఆహార భద్రత అధికారి నుంచి లైసెన్స్ పొందాలి. అధికారులు దాడుల్లో ఆహార విక్రయ కేంద్రాల్లో అనుమతులు లేకపోతే ముందుగా నోటీసులను జారీ చేయాలి. ఆ తర్వాత కూడా అదే తీరు కొనసాగితే ఆ కేంద్రాలను సీజ్ చేసి వారిపై కేసులు నమోదు చేసి జరిమానా విధించాలి. అంతే కాకుండా ఏడాదికొకసారి నిర్ణీత సంఖ్యలో నమూనాలు సేకరించి ల్యాబ్ లకు పంపించాలి. కానీ బోనకల్ మండల కేంద్రంలో ఆహార పదార్థాల విక్రయ కేంద్రాలలో దీనికి భిన్నంగా కొనసాగుతుంటే ఫుడ్ సేఫ్టీ అధికారులకు మాత్రం ఏమి పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారు.

### ఆహార భద్రత అధికారుల పర్యవేక్షణ కరువు..

మండల కేంద్రంలో గల ఫాస్ట్ ఫుడ్ సెంటర్ లో నిల్వ ఉంచిన ఆహారాలను విక్రయిస్తూ ప్రజారోగ్యంపై దెబ్బతీస్తున్న విక్రయదారులపై అధికారులు చర్యలు శూన్యం అనిపిస్తుంది. కల్తీ ఆహారాలు విక్రయం జరగకుండా తీసుకోవాల్సిన అధికారులే ఏమీ పట్టనట్లు వ్యవహరిస్తుంటే యజమానులు మరింత రెచ్చిపోతున్నారు. ఆహార భద్రత అధికారులు వారి పరిధిలో నిర్ణీత సంఖ్యలో ప్రజలు ఉపయోగించే నిత్యవసరాల్లో వాటి నాణ్యత ప్రమాణాలను తెలుసుకునేందుకు నమూనాలను సేకరించాలి. సేకరించిన నమూనాలను ల్యాబ్ లకు పంపించి వచ్చిన ఫలితాలు ఆధారంగా విక్రయదారులపై చర్యలు తీసుకోవాలి. కానీ ఫుడ్ సేఫ్టీ అధికారులు ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదని పలువురు ఆరోపిస్తున్నారు.

అసలు బోనకల్ మండలం పై ఫుడ్ సేఫ్టీ అధికారులు రావటమే మరిచారు. ఇదే అదునుగా తీసుకున్న ఫాస్ట్ ఫుడ్ సెంటర్ లు వారి ఇష్ట రాజ్యంగా కల్తీ నూనెలో వాడుతూ, అంతా కెమికల్ తోనే వ్యాపారాలు నిర్వహిస్తున్నారు. దీనితో ప్రజల ఆరోగ్యానికి హానికరిగే పరిస్థితులు మెండుగా కనిపిస్తున్నాయి.

ఇకనైనా ఫుడ్ సేఫ్టీ అధికారులు స్పందించి బోనకల్ మండల కేంద్రంలో ఉన్న ఫాస్ట్ ఫుడ్ సెంటర్ లపై చర్యలు తీసుకోవాలని మండలవాసులు కోరుతున్నారు. దీనిపై అధికారులు స్పందిస్తారో లేదో చూడాలి.?

## జావేద్ కు నివాళులు అర్పించిన తుమ్మల యుగంధర్



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** బుధవారం జరిగిన దురదృష్టకర రోడ్డు ప్రమాదంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, ఖమ్మం నగర మాజీ అధ్యక్షుడు, పీసీసీ సభ్యుడు మహ్మద్ జావీద్ ఆకస్మిక మరణం పట్ల కాంగ్రెస్ పార్టీ నాయకులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ తుమ్మల యుగంధర్ జావీద్ నివాసానికి వెళ్లి, భౌతిక కాయానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.ఈ సందర్భంగా డాక్టర్ తుమ్మల యుగంధర్ మాట్లాడుతూ, జావీద్ మరణం పార్టీకి తీరని లోటని పేర్కొన్నారు. ఆయన పార్టీ అభివృద్ధికి చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడుతూ, వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ ఛైర్మన్ రాయల నాగేశ్వరరావు, ఖమ్మం మేయర్ పునుకొల్లు నీరజ, సీనియర్ నాయకులు మానుకొండ రాధాకిషోర్ , కాంగ్రెస్ మాజీ జిల్లా అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గా ప్రసాద్ , ఖమ్మం నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నాగండ్ల దీపక్ చౌదరి , జిల్లా నాయకులు సాధు రమేష్ రెడ్డి తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## మహమ్మద్ జావేద్ మృతి పట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన షేక్ ఇస్మాయిల్



**ఎర్రుపాలెం ప్రజా జ్యోతి** ఖమ్మం నగర కాంగ్రెస్ కమిటీ మాజీ అధ్యక్షులు, పీసీసీ సభ్యులు మహమ్మద్ జావేద్ అకాల మరణం దురదృష్టకరమని ఎర్రుపాలెం మండలం ముస్లిం మైనార్టీ సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు షేక్ ఇస్మాయిల్ తీవ్ర దిగ్భ్రాంతిని, విచారాన్ని వ్యక్తం చేశారు. సూర్యాపేట జిల్లా మోతే వద్ద బుధవారం జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో జావేద్ మరణించారన్న వార్త తనను తీవ్రంగా కల్చివేసింది. ఖమ్మం రాజకీయాల్లో తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న జావేద్, పార్టీ కోసం నిరంతరం అంకితభావంతో పనిచేశారని ప్రజా సమస్యలపై స్పందించే గుణం, పార్టీ అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించే నేర్పు కలిగిన నాయకుడనీ ఆయన మరణం కాంగ్రెస్ శ్రేణులకు తీరని లోటు ఆవేదన వ్యక్తం చేశారు. జావేద్ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని దేవుని ప్రార్థిస్తూ, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని సంతాపాన్ని ఇస్మాయిల్ తెలియజేసినారు

## కాంగ్రెస్ సీనియర్ నేత మహమ్మద్ జావిద్ మృతి పట్ల డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క దిగ్భ్రాంతి

- కాంగ్రెస్ పార్టీకి జావిద్ అందించిన సేవలు మరువలేనివి
- జావిద్ కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుంది



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** కాంగ్రెస్ సీనియర్ నేత, ఖమ్మం కార్పొరేషన్ పార్టీ మాజీ అధ్యక్షుడు మహమ్మద్ జావిద్ రోడ్డు ప్రమాదంలో మృతి పట్ల డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. గత పది సంవత్సరాల పాటు పార్టీ కష్టకాలంలో ముందుండి జావిద్ సేవలు అందించారని గుర్తు చేశారు. ఖమ్మం నగర కార్పొరేషన్ మాజీ అధ్యక్షునిగా, ప్రస్తుతం పిసిసి కార్యవర్గ సభ్యునిగా, రాజీవ్ గాంధీ పంచాయతీ అభియాన్ కమిటీలో కీలక నేతగా, సేవాదళ్ రాష్ట్ర నాయకునిగా సుదీర్ఘకాలం పార్టీకి ఆయన అందించిన సేవలు మరువలేనివి అన్నారు. మహమ్మద్ జావిద్ కుటుంబానికి యావత్ కాంగ్రెస్ పార్టీ అండగా నిలుస్తుందని తెలిపారు. జావిద్ కుటుంబానికి ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం తన తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేశారు. జావిద్ ఆత్మకు శాంతి కలగాలని ఆయన ప్రార్థించారు.

# విద్యార్థి దశ నుంచే ట్రాఫిక్ నియమాలపై అవగాహన.. సీఐ ఉస్మాన్ షరీఫ్






**రఘునాధపాలెం ప్రజా జ్యోతి** పోలీసులు చిన్న వయస్సులోనే ట్రాఫిక్ నిబంధనలు, అలవాట్లు నేర్చుకోవడం వల్ల బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదగడానికి దోహదపడుతుందని రఘునాధపాలెం సీఐ ఉస్మాన్ షరీఫ్ అన్నారు. రఘునాధపాలెం మండలం, బుధవారం కోయచలక గ్రామంలో రోడ్డు భద్రతపై ఎంజేపీటీబీసిడబ్ల్యూర్ పాఠశాల విద్యార్థులకు, స్థానికులకు అవగాహన కల్పించారు. అరైవ్ అలైవ్ వంటి కార్యక్రమాల ద్వారా పాఠశాలల్లో ట్రాఫిక్ సిగ్నళ్లు, జీబ్రా క్రాసింగ్, హెల్మెట్ /సీట్ బెల్ట్ వాడకంపై విద్యార్థి దశ నుంచే ట్రాఫిక్ నియమాలపై అవగాహన కల్పించడం ద్వారా రోడ్డు ప్రమాదాలను అరికట్టి, సురక్షితమైన భవిష్యత్తును నిర్మించవచ్చని అన్నారు. అందుకే చిన్నతనం నుంచే ట్రాఫిక్ నిబంధనలను పాటించేలా ప్రోత్సహిస్తున్నామని పేర్కొన్నారు.చిన్న వయసులో డ్రైవింగ్ చేయకూడదని, సైకిల్ తొక్కేటప్పుడు కూడా తగిన జాగ్రత్తలు తీసుకోవడం, హెల్మెట్ వాడటం మంచిదన్నారు. రోడ్డు దాటేటప్పుడు ఎడమ–కుడి–ఎడమ చూసుకోవాలన్నారు.ద్విచక్ర వాహనాలపై వెళ్ళేటప్పుడు హెల్మెట్,కార్లలో సీట్ బెల్ట్ ధరించడం తప్పనిసరిని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఐ నరేష్,ఎస్ఐ పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.